VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 9
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
మంగళవారం 13 మే 2025

# జాతిని ఉద్దేశించి ప్రధాని మో దీ ప్రసంగం

**● భారత్ సత్తా ఏంటన్నది పాక్ కు అర్థమైందని వెల్లడి ● భారత్ కొట్టిన దెబ్బకు పాక్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిందన్న ప్రధాని ● కనీసం పాక్ యుద్ధవిమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితి కల్పించామని వివరణ ● పాక్ గుండెల్లో బాంబులు పేల్చాం.. పీవోకేను వదిలిపెట్టాల్సిందే: మోదీ స్ట్రాంగ్ వార్నింగ్**

**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్–పాకిస్థాన్ వివాదం నేపథ్యంలో నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు భారత్ ఏంచేస్తుందన్నది బాగా అర్థమైందని అన్నారు. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటన్నది ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసిందని తెలిపారు.

**పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు..** రెండున్నర దశాబ్దాలుగా పాకిస్థాన్ లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను భారత్ ఒక్క దెబ్బతో తుడిచిపెట్టేసింది. భారత్ కు వ్యతిరేకంగా పాక్ గడ్డపై నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రవాద ముఠాల అంతుచూసింది. భారత్ కొట్టిన దెబ్బకు పాకిస్థాన్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయింది. మన సైన్యం దెబ్బకు పాక్ అచేతనావస్థకు చేరుకుంది. మన దాడులతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన పాక్ చివరికి భారత్ లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు. సరిహద్దులు దాటకుండానే వాటిని మన గగనతల రక్షణ వ్యవస్థ



కూల్చివేసింది. అంతేకాదు, పాక్ రక్షణ వ్యవస్థలను మన మిస్సైళ్లు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే క్షిపణులు, రక్షణ వ్యవస్థలను భారత్ నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత క్షిపణులు విధ్వంసం సృష్టించాయి.

**కాల్పుల విరమణకు పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది..** ఉగ్రవాద శిబిరాలపై భారత క్షిపణులు, డ్రోన్లు కచ్చితత్వంతో కూడిన దాడులు చేశాయి. సాంకేతిక యుద్ధంలో భారత్ ఆయుధ సంపత్తిని ప్రదర్శించడమే కాదు, పరిణతితో వ్యవహరించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో, ఎంత శక్తిమంతమైనవో భారత్ ప్రదర్శించింది. కనీసం పాక్ యుద్ధ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ కల్పించింది. పాక్ మళ్లీ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా భారత్ బుద్ధి చెప్పింది. భారత్ దాడులతో బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్... కాల్పుల విరమణకు ప్రపంచం దేశాలను వేడుకుంది. పాక్ డీజీఎంఓ కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇంకోసారి పాక్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా చావుదెబ్బ కొట్టేందుకు భారత్ దళాలు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రయిక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్...

- 2లో

# బాయ్ కాట్ టర్కీ..అజర్ బైజాన్

**● సాయం భారత్ చేస్తే..సపోర్ట్ పాక్ కి**
**● దేశ వ్యాప్తంగా ఆగ్రహం**

**అమరావతి,కలంకౌంటర్ :** టర్కీలో 2023 లో భూకంపం వస్తే మట్టిలో కూరుకుపోయిన బిడ్డల్ని బయటకు తీయడం...కోట్లాది రూపాయలు విలువ చేసే మందులు,వివిధ రకాల సామాగ్రి భారత్ మిషన్ దోస్తీ ద్వారా టర్కీ కి పంపి అండగా నిలిచింది. మరో వైపు టర్కీ కి భారత్ టూరిస్టులు ద్వారా ఏడాదికి 3 వేల కోట్లు పైగా ఆదాయం వెళ్తోంది.ఏడాదికి షుమారు 2లక్షల 50 వేలు మంది పైగా వెళ్తున్నారని అంచనా.అక్కడ రిసార్ట్ లు,హోటల్స్ వంటి ప్రాజెక్టులకు భారతీయులు పెట్టుబడులు పెట్టడం ద్వారా టూరిజం అభివృద్ధి లో,దేశ అభివృద్ధి లో మన పాత్ర కీలకం.అయితే టర్కీ వీటిని గాలికొదిలి భారత్ శత్రుదేశమైన పాక్ కు విమానం ద్వారా వేలాది డ్రోన్ లు పంపింది.వందల కిలోమీటర్లు టార్గెట్ చేసి విధ్వంసం సృష్టించే డ్రోన్ లు,రాకెట్ లాంచర్ లు అమర్చిన డ్రోన్ లు పాక్ కి సరఫరా చేసినట్లు భారత్ ఆర్మీ అధికారులు ఆధారాలు సేకరించారు.అందుకే ఇలాంటి ద్రోహానికి పాల్పడిన టర్కీ కి బుద్ధి చెప్పాలని దేశ వ్యాప్తంగా బాయ్ కాట్ టర్కీ నినాదం సోషల్ మీడియాలో,భారతీయుల గుండెల్లో మార్మోగుతోంది.

**బాయ్ కాట్ అజర్ బైజాన్....** ఈ దేశం కూడా పాక్ కు సపోర్ట్ చేసింది.ఈ దేశానికి భారతీయులు వెళ్ళే టూరిజం ద్వారా ఏడాదికి వెయ్యి కోట్లు పైగా ఆదాయం వస్తోందని అంచనా.గత రెండేళ్లలో 2 లక్షల 50 వేల మంది భారతీయులు అజర్ బైజాన్ వెళ్లారు.ఉగ్రదేశానికి యుద్ధ సమయంలో అండగా నిలిచిన ఈ రెండు దేశాలు భారతీయులు వెళ్లకూడదని నిర్ణయం తీసుకుంటున్నారు.గత కొద్ది రోజులుగా ఈ రెండు దేశాలకు వెళ్లేందుకు బుక్ చేసుకున్న స్లాట్స్ షుమారు 2 లక్షల మంది భారత్ టూరిస్టులు రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.జయహో భారత్!

**బలూచిస్తాన్ పాక్ చేజారితే.. చైనా సపోర్టు హుళక్కేనా?**

బలూచిస్తాన్ –పాకిస్థాన్ మధ్య గొడవ ఈ నాటిది కాదు దాదాపు ఏడున్నర దశాబ్దాల సుదీర్ఘ పోరాటం. బలూచిస్థాన్ తొలుత స్వతంత్రంగా ఉండేది. భారత్ నుంచి పాక్ 1947 ఆగస్ట్ 15న విడిపోయినప్పటి నుంచి.. బలూచిస్తాన్ స్వేచ్ఛగా ఉండేది. ఖాన్ ఆఫ్ కలాత్ అనే రాజు పాలనలో ఈ ప్రాంతం ప్రజలు హాయిగా జీవించేవారు. కానీ 1948 మార్చిలో పాక్ ప్రభుత్వం సైనిక చర్య ద్వారా బలూచిస్తాన్ ని తమ దేశంలో విలీనం చేసుకుంది. పాకిస్థాన్ విస్తీర్ణంలో బలూచిస్తాన్ వాటా 44 శాతం. అయితే పాక్ జనాభాలో బలూచ్ ప్రజల శాతం మాత్రం కేవలం 7 నుంచి 8 శాతమే. పాక్ దురాక్రమణ నాటి నుంచి ఈ ప్రాంత ప్రజలు తిరుగుబాటు చేస్తూనే ఉన్నారు. తమ దేశంలో తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉండలేక పోతున్నామన్నది వీరి ఆవేదన. వీరికి అక్కడి పౌరులకున్నంత స్వేచ్ఛ లేదు. కనీసం విద్యా, వైద్య సదుపాయాలు అందని దుస్థితి. ఒకరకంగా చూస్తే పాక్ తమను బానిసలను చూసినట్టు చూస్తోందన్నది వారి ఆరోపణ. అందుకే వీరి నినాదం బలూచిస్తాన్ ఈజ్ నాట్ పాకిస్తాన్. ఆ నినాదంతో బలూచిస్థానీయులు తరచూ రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేస్తుంటారు. దానికి తోడు ఈ ప్రాంత వనరులను చైనాతో కలసి దోచుకుంటోంది పాకిస్థాన్. మరో విచిత్రమైన సమస్య ఏంటంటే.. ఈ ప్రాంతానికి చెందిన యువకులను పాక్ సైన్యం అపహరిస్తోంది. అలా అదృశ్యమయిన వారి జాడ ఇప్పటికీ తెలియడం లేదంటే ఇక్కడి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇదీ బలూచీల దుర్భర గాథ. బలూచిస్తాన్‌లో విస్తారమైన ఖనిజ వనరులున్నాయి. గ్యాస్, యురేనియం, బంగారం, రాగి వంటి వనరులు ఉన్నప్పటికీ, అక్కడి ప్రజలకు అందుతోన్న అభివృద్ధి అంతంత మాత్రమే. గ్వాదర్ పోర్ట్ చైనాకు కీలకం కావడంతో, సీపెక్ ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనికి వ్యతిరేకంగా బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ఉద్ధృతంగా పోరాడుతోంది చేసింది. హైబ్రిడ్ రోడ్లు, రైల్వే మార్గాలు దాడులకు గురవుతుండటంతో చైనా ఓ ఎయిర్‌పోర్ట్ నిర్మించింది. చైనా ఇంజినీర్లు, పెట్టుబడిదారులపై వరుసగా దాడులు చేస్తోంది బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ. బలూచ్ ప్రజలు సైతం తమ వనరుల దోపిడిని నిరసిస్తూ చైనా పైనా విరుచుకుపడుతున్నారు. 2025 మార్చి 11న.. క్వెట్టా–పెషావర్ మధ్య జాఫర్ ఎక్స్ప్రెస్‌ను హైజాక్ చేసింది బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ. 214 మంది పాకిస్తాన్ మిలిటరీ సిబ్బందిని హత్య చేసినట్లు ప్రకటించింది . పాకిస్తాన్ ప్రభుత్వం ఇది అబద్ధమని, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఒక ఉగ్రవాద సంస్థ అని ఆరోపించింది. ఇపుడీ బలూచిస్తాన్ కారణంగానే పాక్ చైనా మధ్య సత్సంబంధాలున్నాయి. ఒక వేళ ఇదే బలూచిస్తాన్ పాకిస్థాన్ నుంచి చేజారి పోతే.. ఇక చైనా సైతం పాక్ కి సాయం చేయడం ఆపేస్తుంది. వారు గానీ ఇదే యుద్ధంలో తమకు తాము స్వాతంత్రం ప్రకటించుకుని ప్రత్యేక దేశంగా మారితే.. ఇక పాక్ పని దాదాపు ఖతమే. కారణం పాకిస్థాన్ భూ భాగంలో సగం బలూచిస్తాన్ దే. ఇటు దేశంలో సగ భాగం కోల్పోవడం మాత్రమే కాక అటు చైనా సాయం కూడా కోల్పోతే.. ఇక పాక్ పని అయిపోయినట్టే లెక్క. ఈ వ్యవహారాన్ని ఎంతో సునిశితంగా గమనిస్తోంది చైనా. ఒక వేళ బలూచిస్తాన్ లిబరేష్ ఆర్మీ గనుక క్వెట్టాను పూర్తి స్వాధీనం చేసుకుంటే ఇక పాక్ సగం ముక్కగా మిగిలిపోవడం ఖాయం. ఇప్పటికే క్వెట్టాను బీఎల్ఏ చేజిక్కించుకున్నట్టు వార్తలు అందుతున్నాయి. ఇక్కడి నుంచి పాక్ సైన్యం కూడా పరారవుతున్నట్టు కనిపిస్తోంది. వీటన్నిటిని బట్టీ చూస్తే ఒక్క దెబ్బకు రెండు పిట్టల్లా ఒక్క యుద్ధం ఇటు పాక్ పీచమణచడం అటు పాక్ నే సగం ముక్కగా మిగల్చడం జరిగినట్టే భావించాలి. అందుకే అజిత్ దోవల్ ఎప్పటి నుంచో మరో ముంబై తరహా దాడి జరిగితే.. పాక్ బలూచిస్తాన్ ని మరచిపోవల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

**ఒక వేళ బలూచిస్తాన్ వేరుగా ఏర్పడితే..** చైనా నేరుగా ఈ దేశాన్నే ప్రసన్నం చేసుకోడానికి ప్రయత్నిస్తుంది. చైనా ఉలబలాటమంతా బలూచిస్తాన్ లోని వనరుల కోసమే తప్ప పాకిస్థాన్ పై ప్రేమ కాదన్నది తెలిసిందే. ఆ కారణంగానే బలూచిస్థాన్ పాక్ చేజారితే మన దాయాది దేశం ఒక ఒంటరే. ఇక సింధ్, గిల్గిట్– బల్టిస్తాన్ గొడవ సంగతి సరే సరి. వీటికి తోడు పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ సైతం భారత్ పరమైతే.. పాకిస్తాన్ పిట్ట రెట్టంత దేశంగా మారిపోవడం తథ్యం.

**అసలు ఎవరీ బలూచ్ ఫైటర్లు? పాక్‌తో వాళ్లకు వైరమేంటి?..**

బలూచిస్తాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) దాడులు పాకిస్తాన్‌కు తీవ్ర ముప్పుగా మారాయి. పాకిస్తాన్ సైన్యంపై వరుస దాడులు చేస్తూ, పట్టణాలను స్వాధీనం చేసుకుంటోంది బీఎల్ఏ. బలూచిస్తాన్‌ను స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్న బీఎల్ఏ, పాకిస్తాన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఓవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు భారత్ విరుచుకుపడుతుందేమో భయంలో ఉన్న పాకిస్తాన్‌కు మరో షాక్? తగిలింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడులతో పాకిస్తాన్ ఆర్మీ అల్లాడిపోతోంది. కొన్ని రోజుల క్రితం పాక్ సైనికులు వెళుతున్న ట్రైన్‌ని హైజాక్ చేసిన బీఎల్ఏ(బలూచ్ లిబరేషన్ ఆర్మీ) లేటెస్టుగా బలూచిస్తాన్‌లో ఓ టౌన్‌ని కూడా స్వాధీనం చేసుకుంది. బీఎల్ఏ వరుస దాడులతో బలూచిస్తాన్‌పై పాకిస్తాన్ నియంత్రణ కోల్పోతోంది. తాజా దాడిలో పాక్ సైనికులను బంధించి మంగుచోర్ పట్టణాన్ని బీఎల్ఏ స్వాధీనం చేసుకుందని సమాచారం. బలుచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రకటించాలని బీఎల్ఏ పోరాడుతోంది. ఇప్పటికే బీఎల్ఏ దాడుల్లో వందలాదిమంది పాక్ సైనికులు మృతి చెందారు. సొంత దేశంలో నిరసనకారుల నుంచి ఓ పట్టణాన్ని కాపాడుకోలేక పోయిన పాక్?.. భారత్?పై మాత్రం దాడులకు వెనుకాడబోం అంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా మారింది. పాకిస్తాన్‌కు తలబొప్పి కట్టిస్తున్న ఈ బలూచిస్తాన్ ప్రాంతం గురించిన వివరాలు చూద్దాం. పాకిస్తాన్‌లోని నైరుతి ప్రాంతమే బలూచిస్తాన్. ఇది పాక్‌లో ఒక ప్రావిన్స్‌గా ఉంది. పాకిస్తాన్ మొత్తం విస్తీర్ణంలో 44 శాతం బలూచిస్తాన్ ఉంటుంది. విస్తీర్ణంపరంగా పాకిస్థాన్‌లో అతి పెద్ద ప్రావిన్స్‌గా బలూచిస్తాన్ ఉంది. అలాగే మిగతా అన్ని ప్రావిన్స్‌లో కెల్లా అతి తక్కువ జనాభా ఉన్న ప్రావిన్స్ కూడా బలూచిస్తానే. బలూచిస్తాన్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు వనరులు పుష్కలంగా ఉన్నాయి. బ్రిటిష్ ఇండియాలో విలీనం చేయకముందువరకు బలూచిస్తాన్ స్వతంత్ర దేశంగానే ఉండేది. బ్రిటిష్ వారి నుంచి మనకు స్వతంత్రం వచ్చిన తర్వాత దేశ విభజన తర్వాత పాకిస్తాన్‌లో భాగమైంది. ఆ తర్వాత కొంత కాలానికి స్వతంత్ర దేశం కోసం బలూచిస్తాన్ నుంచి డిమాండ్ పుట్టుకొచ్చింది. అలాగే ఆ ప్రావిన్స్‌లో పాక్ సాగిస్తున్న మారణకాండ కూడా తిరుగుబాటుకు మరో కారణం. 2011 నుంచి 2024 జనవరి వరకు పాక్‌లో మొత్తం 10,078 మంది అదృశ్యం అయ్యారు. అదృశ్యమైనవారిలో 2,752 మంది బలూచ్ పౌరులే. 2001–2017 మధ్య 5,228 మంది బలూచ్ పౌరులు అదృశ్యం కావడం గమనార్హం. ప్రస్తుతం బీఎల్ఏ యాక్టివ్‌గా వేర్పాటువాద కార్యకలాపాలు సాగిస్తోంది. బలూచిస్తాన్ స్వతంత్ర దేశం కావాలనే డిమాండ్‌తో బీఎల్ఏ ఏర్పాటైంది. దశాబ్ద కాలంగా పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తోంది. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం, అమెరికా బీఎల్ఏను ఒక ఉగ్ర సంస్థగా గుర్తించాయి. ప్రస్తుతం పాక్, ఇండియాతో యుద్ధం వస్తుందేమో అని భయపడుతున్న క్రమంలో బీఎల్ఏ.. పాకిస్థాన్‌తో పాటు చైనాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. వెంటనే బలూచిస్తాన్ ను వదిలివెళ్లిపోవాలంటూ ఆ రెండు దేశాలను హెచ్చరించింది.

# వైద్య రంగంలో నర్సుల సేవలు ప్రశంసనీయం

**● రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● సేవలు అందించిన ఎనిమిది మందికి సత్కారం**






**పిఠాపురం,కలంకౌంటర్ :** వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో... రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి



తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తామ"ని తెలిపారు.

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

## ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







**దర్శి (ప్రకాశం జిల్లా),కలంకౌంటర్ :** నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జన్మదిన సందర్భంగా 45 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని కోట హనుమంతరావు సహకారం తో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్స్ బుక్స్ పంపిణీ చేశారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లిని సోమవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దర్శించుకున్నారు. సోమవారం సున్నపు కుండలు వేషాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఈఓజయకుమార్, అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మన గ్రామ దేవత గంగమ్మ జాతర భక్తుల సంతోషాల మధ్య కోలాహాలంగా జరగాలని కోరుకుంటున్నాను. భక్తులకు, తిరుపతి నగర ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆలయ అధికారులను కోరారు.

## సౌమ్య శ్రీ నీ అభినందించిన ఉప్పల



**హైదరాబాద్,కలంకౌంటర్ :** సీబీఐ లో సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికైన మిర్యాలగూడ కి చెందిన ఎస్ కోటయ్య బిసునీత ల కుమార్తె సౌమ్య శ్రీ ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (IVF) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ లో తొలిసారిగా సి బి ఐ అధికారిగా ఎంపిక కావడం యువత కు గర్వకారణం అని ఆయన అన్నారు. సౌమ్య శ్రీ కి శుభాకాంక్షలు తెలిపారు. మంచి అధికారిగా పేరు తెచ్చుకొని మునుముందు ఉన్నత స్థానం లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మాయిలు అందరూ సౌమ్య శ్రీ నీ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఐ వి ఎఫ్ మహిళ విభాగం అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి మంజుల నలిని ,తులసి ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు అండగా నిలుద్దాం

## రాష్ట్ర హోరీం మంత్రి వంగలపూడి అనిత







**విజయనగరం,కలంకౌంటర్ :** కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో టూరిస్టులపై తీవ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన భారత పౌరులకు, అందుకు ప్రతిగా భారత, పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన సిందూర్ ఆపరేషనులో ప్రాణాలను కోల్పోయి, అమరులైన భారత సైనికుల ఆత్మకు శాంతి చేకూర్చాలనే లక్ష్యంతో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'క్యాండిల్ ర్యాలీ లో ' రాష్ట్ర హోరీం , విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత, ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోరీం , విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ - భారతదేశం ఎంత సంయమనం పాటించినప్పటికీ పాకిస్తాన్ దేశం ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా దుందుడుకు చర్యలు పాల్పడుతుందన్నారు. కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం వెళ్ళిన టూరిస్టులపై తీవ్రవాదులు 26మంది టూరిస్టులను, వారి మతాలను అడిగి, విచక్షణ రహితంగా కాల్పులు జరిపి, వారి కుటుంబ సభ్యుల ముందే హతమార్చడం హేయనీయమైన చర్యల అన్నారు. దీనికి ప్రతిగా భారత ప్రభుత్వం మహిళా అధికారుల నేతృత్వంలో సిందూర్ ఆపరేషన్ చేపట్టి, దేశ సరిహద్దుల్లోని తీవ్రవాదుల స్థావరాలపై దాడులు చేసిందన్నారు. అంతేతప్పా, పాకిస్తాన్ ప్రజలపైనగాని, వారి సైన్యం పైన గాని భారత సైన్యం ఎటువంటి దాడులకు పాల్పడలేదన్నారు. కానీ, పాకిస్తాన్ విచక్షణ మరిచి, భారత్ సైన్యంపై దాడులకు పాల్పడిందన్నారు. ఈ పోరాటంలో అమరులైన భారత సైనికుల కుటుంబాలకు మనమందరం అండగా నిలవాలన్నారు. మన రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ దేశ రక్షణకు పరితపించి, సైన్యంలో చేరి, సిందూర్ ఆపరేషనులో పాల్గొని వీరమరణం పొందారన్నారు. తాను మురళి నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్నానని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చానన్నారు. మురళి నాయక్ బంధువులు, స్నేహితులు ద్వారా తనకు మురళి నాయక్ ఎప్పుడు తాను మరణించేటప్పుడు దేశ జెండా తన దేహంపై ఉండాలని అనేవారని, చివరకు మరణించే సమయంలో కూడా తన కజిన్కి 'అమ్మ జాగ్రత్త' అని మెసేజ్ చేసారన్న విషయం తెలిసి, తాను ఎంతో కలత చెందానన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పాకిస్తాన్ జరిపిన దాడుల్లో మృతి చెందిన సైనిక కుటుంబాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని హోరీం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమరులైన భారత సైనికలకు పుష్పాలు సమర్పించి, ఘనం గా నివాళులర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి కలెక్టరాఫీసు కూడలి వరకు విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, అమరులైన భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేసారు. కలెక్టరాఫీసు కూడలి వద్ద అమరలైన భారత సైనికుల ఫోటోలు వద్ద క్యాండిల్స్ పెట్టి, నివాళులు అర్పించి, మానవహారంగా ఏర్పడి, నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే అతిథి విజయ గజపతి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, తిరుమల మెడికవర్ ఎం.డి. కే.తిరుమల ప్రసాద్, విజయ నగరం డిఎస్పీ శ్రీనివాసరావు, పాలవలస యశస్వి, పలువురు పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా శ్రీ కాకులేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం







**మోపిదేవి,కలంకౌంటర్ :** ఘంటసాల మండలంలోని శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీ కాకులేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శోభాయమానంగా జరిగింది. శ్రీ రాజ్యలక్ష్మి భోగలక్ష్మీ సమేత శ్రీ కాకులేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల వేదమంత్రాల నడుమ శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి శ్రీ స్వామివారికి అశ్వ వాహనంపై ఎదురుకోలు ఉత్సవం నిర్వహించిన అనంతరం కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. కూచిపూడి కి చెందిన చింతలపాటి పూర్ణచంద్రరావు, మచిలీపట్నం వాస్తవ్యులు గుదిమెళ్ళ శ్రీనివాస శ్రీకర్ లు వాఖ్యాతలుగా వ్యవహరించగా, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని, కళ్యాణాన్ని భక్తి శ్రద్ధలతో వీక్షించారు. కళ్యాణం అనంతరం గరుడ వాహనంపై శ్రీ భూ సమేత, శ్రీ కాకులేశ్వర స్వామి వార్లను గ్రామోత్సవం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు పర్యవేక్షణలో తమ సిబ్బందితో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

# కమర్షియల్ టాక్స్ లక్ష్యాలను చేరుకుంది

- ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ల గుర్తింపును విస్తృతంగా వినియోగించాలి
- ట్రైబల్ సొసైటీ ల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించండి
- రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,కలంకౌంటర్ :** గత సంవత్సరంతో పోలిస్తే కమర్షియల్ టాక్స్ శాఖలో మొత్తంగా 6 శాతం ప్రగతి కనిపించింది ఇది ఒక మంచి పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరగగా కమిటీ సభ్యులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మార్చి మాసంలో సి ఎస్ టి ,వ్యాట్ ఓవరాల్ గ్రోత్ 600 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా సుమారు 500 కోట్ల ఆదాయం రాష్ట్ర ఖజానాకు సమకూరింది .. భవిష్యత్తులోనూ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయం పెంచుకునే క్రమంలో ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటిని గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. అపార్ట్మెంట్లు, FLATS విక్రయాల్లో మంచి ప్రగతి కనిపిస్తున్నప్పటికీ వ్యవసాయ భూములు, ఓపెన్ ఫ్లాట్స్ విక్రయాల్లో ఆశించినంత వేగం కనిపించడం లేదు విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. రవాణా శాఖలో కొత్తగా తీసుకొచ్చిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ANPR) వివిధ శాఖల్లోనూ విస్తృతంగా వినియోగించుకుని, పెద్ద మొత్తంలో తనిఖీలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సొసైటీల ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలని, నిజమైన వారిని గుర్తించి ట్రైబల్ సొసైటీ లో సభ్యులుగా చేర్చాలని, గిరిజన సంక్షేమ శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి పకడ్బందీగా అమలు చేసి అసలైన గిరిజనులకు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. జిల్లా కేంద్రాల్లో ఉన్న విలువైన భూములను గుర్తించి వాటిని సంరక్షించే బాధ్యతలు వెంటనే చేపట్టాలని రెవెన్యూ అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. నిర్మాణం అనుమతుల విషయంలో HMDA వేగం పెంచాలని మంత్రుల బృందం సూచించింది. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, r &b ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, ccla కమిషనర్ నవీన్ మిట్టల్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, మైన్స్ అండ్ జియాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్, రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి , డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం



(మొదటిపేజీ తరువాయి)

ఉగ్రవాదంపై భారత్ వైఖరిని స్పష్టం చెప్పాయి.

**ఇక భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి..** ఈ యుగం యుద్ధాలది కాదు, ఉగ్రవాదానిది అంతకంటే కాదు. కానీ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకు భారత్ వెనుకాడదన్న స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా పంపించాం. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ భారత్ వదిలిపెట్టదు.పాకిస్థాన్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంత తానుగా నిర్మూలించాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకకాలంలో ఉండవు. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. అణ్వాయుధాలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదాన్ని పెంచి ప్రోత్సహిస్తూ పాక్ చేసే బెదిరింపులను ఇక సహించేదిలేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే భారత్ చూస్తూ ఊరుకోదు" అని మోదీ స్పష్టం చేశారు.

**పాక్ గుండెల్లో బాంబులు పేల్చాం.. పీవోకేను వదిలిపెట్టాల్సిందే: మోదీ స్ట్రాంగ్ వార్నింగ్**

పీవోకేను వదలడం తప్ప పాకిస్థాన్‌కు మరో ఆప్షన్ లేదని ప్రధాని మోదీ అన్నారు. పెహల్గామ్ ఘటన తనను ఎంతో బాధించిందని.. మన సైనిక చర్యలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం అయ్యాయని తెలిపారు. 'ఆపరేషన్ సింధూర్'ను మన దేశ ప్రతి అక్కాచెల్లెళ్లు, బిడ్డలకు అంకితం చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. ఉగ్రవాదాన్ని నాశనం చేసే స్వేచ్ఛ సైన్యానికి ఇచ్చినట్లు తెలిపారు. భారత వీర సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. ప్రతి పార్టీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్.. పాక్‌తో కాల్పుల విరమణ తరువాత జాతిని ఉద్దేశించి తొలిసారి పీఎం మోదీ మాట్లాడారు. పెహల్గామ్ ఘటన తనకు చాలా బాధ కలిగించిందన్నారు. మతం అడిగిన తర్వాత అమాయకులను చంపేశారని ఎమోషనల్ అయ్యారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాని.. ఆపరేషన్ సింధూర్ ఒక పేరు కాదు.. ఒక ఆవేదన అని అన్నారు. పీఓకే వదలడం తప్ప పాకిస్థాన్ గత్యంతరం లేదనిన పీఎం మోదీ స్పష్టం చేశారు. కుటుంబం, కన్నబిడ్డల దయ లేకుండా ప్రాణాలు తీశారని.. తనకు వ్యక్తిగతంగా ఎంతో దారుణంగా కనిపించిందని చెప్పారు. భారత్ చర్యతో పాక్ ఉలిక్కిపడిందని.. బహవల్‌పూర్, మురిద్ ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ చర్యతో తీవ్ర పాక్ నిరాశలో ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం అయ్యాయని.. ఉగ్రవాదుల ఆత్మలపై సైన్యం దాడి చేసిందన్నారు. 100 మంది కరుడుగట్టిన ఉగ్రవాదులను మట్టుబెట్టామని.. భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తుందని అన్నారు. ఒకే ఒక్కదాడితో పాకిస్తాన్ బెంబేలెత్తిపోయిందని.. ఉగ్రవాదులను అంతం చేయాల్సిన పాక్ మనపై ఎదురుదాడి చేసిందన్నారు. స్కూల్స్, ఆసుప్రతులు, గురుద్వార్‌లను టార్గెట్ చేసిందని.. పాక్ ఏ విధంగా వ్యవహరించిందో ప్రపంచమంతా చూసిందని మోదీ అన్నారు. పాక్ మిస్సైల్స్ మన రక్షణ వ్యవస్థ ముందు తేలిపోయాయని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయని.. కానీ మనం పాక్ గుండెల్లో బాంబులు పేల్చామన్నారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లకు తీవ్రంగా నష్టం చేశామని.. మన దాడితో పాకిస్థాన్ ఆత్మరక్షణలో పడిందన్నారు. సాయం కోసం ప్రపంచదేశాలను ఆశ్రయించిందని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో చక్కా వారి పాల పొంగళ్ళు



**కనిగిరి, కలంకౌంటర్ :** కనిగిరి నియోజకవర్గం హనుమంతుని పాడు మండలం చిన్న గొల్లపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం భక్తిశ్రద్ధలతో చక్కా వారి పాల పొంగళ్ళు జరిగాయి. నీలకంఠాపురం, రంగంపేట, లింగంగుంట్ల, పాలిగండ్లు, మార్కాపురం చక్కా వారు మరియు వాలి చర్ల చక్కా వారు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న చక్కా వారందరూ వచ్చి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పొంగంళ్ళ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రికి లయన్ చక్కా చెన్న కేశవులు, చక్కా రాములు కుమారులు సీవీసీ సత్యనారాయణ, మురళి, ముసలంపల్లి వేములపాడు చక్కా వారు గరుడోత్సవంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయంలో గావు కార్యక్రమం కొణతాల ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో ఉన్న వివిధ సత్రంలో భక్తులకు భోజన వసతి కల్పించారు.భక్తులు వేల సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం లో జిల్లా పోలీస్ ఎస్పీ





**బాపట్ల,కలంకౌంటర్ :** అర్జీదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర సమస్యలపై 63 మంది అర్జీదారులు వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన పోతుపాలేపు నాగరాజ (38 సం.//) తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చినది. అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరిత గతిన సమస్యను పరిష్కరించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 28 వినతులు - కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 28 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా ఐదు మంది తమ సమస్యలు తెలుపగా, 23 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునిసిపల్ పార్క్ వెనుక ప్రాంతంలో చెత్త వాహనం సక్రమంగా వచ్చేలా చూడాలని, పూల మార్కెట్, సున్నపు వీధిలో ఆక్రమణలు తొలగించాలని, రాజీవ్ నగర్ లోని మసీదు వద్ద నీటి వసతి కల్పించి, మొక్కలు నాటించాలని, చేపల మార్కెట్ వద్ద శుభ్రంగా ఉంచాలని, కొంకచెన్నాయ గుంటలో అక్రమంగా వేసిన యు డి ఎస్ తొలగించాలని, వరదరాజ నగర్ పాచిగుంట వద్ద సక్రమంగా నీరు రావడం లేదని, గతంలో ఇంటికోసం డబ్బులు కట్టామని ఇళ్ళినా, డబ్బులు ఇప్పించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

- ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రతి ఏడాది నర్సులకు అవార్డులందిస్తాం
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అద్వితీయం
- చిత్తశుద్ధి, అంకితభావం, కరుణ, సేవ ల కలయికే నర్సింగ్ వృత్తి
- ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి
- సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి






**విజయవాడ,కలంకౌంటర్ :** చిత్తశుద్ధి, కరుణ, సానుభూతి, మానవత్వం, అంకితభావాలు కలగలిపితేనే నర్సులు అని, ఈ వృత్తిని ఎంచుకున్నందుకు అభినందనలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్ మరియు మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వృత్తికి న్యాయం చేయగలరని అని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో నర్సులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తమ సేవలను ఆవిధంగానే అందిస్తున్నారన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్నవారు సైనికులుకన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో వీరు అందించిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించుకున్నారన్నారు. రోగులకు చిరునవ్వుతో సేవలందించి వారిని చిరునవ్వుతో ఇంటికి పంపించేలా పనిచేయాలన్నారు. తమ పవిత్ర వృత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నర్సుల సేవలు అనితర సాధ్యమైనవని, నర్సులు సంపదను సృష్టిస్తారని దానికి కారణం మనిషి ఆరోగ్యాన్ని సంరక్షించి వారి జీవిత కాలం పెరగడటమేనన్నారు. సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటే ఫిర్యాదులు వస్తాయన్నారు. ప్రజలకు పటిష్టమైన వైద్యం అందించాల్సిన బాధ్యత మంత్రిగా నాపైన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఉందన్నారు. అందుకోసమే బడ్జెట్ లో వైద్య రంగానికి రూ. 20 వేల కోట్లు కేటాయించారన్నారు. హక్కుల గురించి మాట్లాడుతున్నపుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడదన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తామని, మానవతా దృక్పథంతో కూడా ఆలోచిస్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందన్నారు. మా స్థాయిలో మేము సమస్యలు పట్ల సానుకూలంగా ఉంటూ, క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నా, క్షేత్ర స్థాయికి వెళ్లటంలేదనే విమర్శలు చేస్తున్నారన్నారు. ఇవన్నీ వాస్తవాలు కాదని వారికి కూడా తెలుసునన్నారు. ఇటీవల ఒక ఉద్యోగి నన్ను బెదిరిస్తూ నాకు కామెంట్ పెట్టారని, అదే గత ప్రభుత్వం అయితే ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించేదన్నారు. నేను అలా చేయలేదని, కాని మేము అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఇటీవల అనంతపురంలో బేబీ మిస్సింగ్ లో మీడియా లో వచ్చిన వార్తలు వల్ల నర్సు మీద చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని, నిజం తెలుసుకుని తర్వాత సరిచేసామన్నారు. ఏపీ లో నర్సింగ్ కౌన్సిల్ లో రాష్ట్ర విభజన తరువాత 1,20,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. గత ప్రభుత్వం చెప్పిన జీరో వేకెన్సీ పాలసీలో డొల్లతన మేం బయటపెట్టామన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్దతిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రతీ సంవత్సరం 2,600 మంది ఇతర దేశాల్లో నర్సింగ్ ఉద్యోగాల కొరకు రిజిష్టర్ చేసుకుంటున్నారన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలు వారికి నేర్పిస్తామన్నారు. దీనివల్ల మన వాళ్లు విదేశాల్లో కూడా నర్సుల ఉద్యోగాల ద్వారా సేవలు అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. సరైన అర్హత లేని నర్సులు ఎక్కడా ఉండకూడదని ఈ విధంగా వృత్తి నైపుణ్యం లో కూడా శిక్షణను అందిస్తామన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నర్సింగ్ కాలేజీలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. నర్సింగ్ రిజిస్ట్రేషన్ ను ఆన్ లైన్ లో ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య రంగంలో పని చేసే వారికి కూడా సమస్యలు ఉంటాయని, వారికి కూడా కుటుంబాలు ఉంటాయని గుర్తించాలన్నారు. 11 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై సంతృప్తి సూచీ 40 శాతం నుంచి 75 శాతానికి చేరిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను నవ్వుతూ ఆహ్వానించి, వైద్యం అందించి, సంతోషంగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయన్నారు. న్యూరాలజీ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఇంకా కాలేజీల్లో సీట్లు పెరుగుతాయన్నారు. విద్యార్థుల రిక్వైర్మెంట్లు నేషనల్ మెడికల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళతామన్నారు.

# హరిచంద్ర కాటిసీనుకు జీవం పోస్తున్న చలంచర్ల సుబ్బారావు



**కందుకూరు,కలంకౌంటర్ :** నాటకాలు, నాటక రంగం పూర్తిగా కనుమరుగు అయిపోతున్న నేటి సమాజంలో నాటకర%శీ%గంలో అడుగుపెట్టి కందుకూరు ప్రాంతంలో కాటిసీను హరిచంద్రుడిగా రాణిస్తూ సత్య హరిచంద్ర కాటిసీనుకు చలంచర్ల సుబ్బారావు జీవం పోస్తున్నారు. మనందరికీ ఆప్తుడైన చలంచర్ల సుబ్బారావు, ప్రముఖ రంగస్థలం కళాకారులు హరిచంద్ర పాత్రధారి వేటపాలెం వాస్తవ్యులు కీర్తిశేషులు డివి సుబ్బారావు కి ఏకలవ్య శిష్యుడుగా హరిచంద్ర నాటకంలోని కాటిసీను అచ్చుగుద్దినట్టుగా డివి సుబ్బారావు బాణీలతో ప్రేక్షకుల మదిలో డివి సుబ్బారావు గారు మళ్లీ బ్రతికి వచ్చినట్లుగా పద్యాలను ఆలపిస్తూ కళాభిమానుల హృదయాలను తన కంఠస్వరంతో చూరగొంటున్నారు. ఈ సందర్భంగా చలంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ తను కళాకారుడుగా ఎదగటానికి కళాభిక్షను ప్రసాదించిన తన గురువు ఏసుదాస్( దండోరా దాస్ ) ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని అలాగే పౌరాణిక నాటక రంగంలో తొలిసారిగా తనను హరిశ్చంద్రుడుగా నాటక రంగానికి పరిచయం చేసిన మరొక గురువు జక్కుల మాలకొండయ్య కు రుణపడి ఉంటాను అని అలాగే తనను కళాపరంగా ప్రోత్సహిస్తున్న ఆయన మిత్రులు అందరకు రుణపడి ఉంటానని అలాగే బుల్లితెరకు తనను పరిచయం చేసి అమృతం సీరియల్ లో నటింపజేసిన ఇంటూరు వాసుకి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కందుకూరు ప్రాంతా నివాసి వృత్తి రీత్యా ప్రభుత్వ ఉద్యోగి అయిన మన చలంచర్ల సుబ్బారావు కళాకారుడుగా ఇంకా ఎంతో ఎదగాలని ఆయన మిత్రులు కళాభిమానులు కోరుకుంటున్నారు.

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజి ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం,కలంకౌంటర్ :** మాధవి గ్రాండ్ ఇన్ నందు పేరం సురేష్ బాబు,ఉమాదేవి ల కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు హిమసీత,సాయి కిషన్ ల ను ఆశీర్వదించిన మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు.

కలంకౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
కలంకౌంటర్ దినపత్రిక లో యాడ్స్ కోసం సంప్రదించండి..
సెల్ : 9346935672

# మజ్జిగ పంపిణీ






**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

# గంగమ్మ తల్లి కి సారె




**తిరుపతి,కలంకౌంటర్ :** తుడా ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి సారెను ఊరేగింపుగా తీసుకెళ్లి అందజేస్తున్న ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, అధికారులు, సిబ్బంది.



# దిక్కు మాలిన దేశం..

అగ్గి మీద ఉన్న గొఱ్ఱెమాంసం లా ఎందుకట్లా కుత కుతా ఉడుకుతుంటావు.
ఏ దేహం లో నైనా ప్రవహించేది నులి వెచ్చని రక్తమే.
మరో దేహానికి ఆయుధాలతో చిల్లులు చేసి ఎందుకలా సైకోలా చూస్తావు.
చదివిన వాడు రసజ్ఞుడు అంటారు.
ఎండా కాలం వాగు లా చదువు ఎండిపోతే ఎలా?
అసలు మీ మత గ్రంథాలలో ఏముందో మనసును మానవీకరిస్తూ పేజీలు తిరగేశారా!
మీ దైవాన్ని మీ నిజమైన కళ్ళతో
రిక్కించి చూశారా!
మీ దేశంలోపేదల, పకీరుల, ఆకలి కేకల్లో బీదలకళ్ళల్లో ,,
అన్నార్తులహృదయాల్లో
ఎక్కడా!కనబడలేదా ఆ చంద్రవంక దేవుడు
తెల్లని మనసున్న ఆ దేవుడికి,
ఇతరుల రక్తమాంసాలను ఎందుకు పూస్తావు.
ప్రతిసారి చెప్తున్నాం !
చేయిపట్టి మీ దేశం లోని ప్రతి చిన్నారికి అక్షర కాంతుల్ని అందించి చూడు,
అప్పుడు తెలుస్తుంది జీవిత పరిమళం బతుకు విలువ.
నీ మాట కాగే నూనెలో మాడిన మిరపకాయ లాగుంటది.
నీ చూపు నక్క కళ్ళకు చిరునామా! అంటారందరు.
కాసింత!
ఎదుటి వారిని ఆకట్టుకొనే కళను నేర్చుకో!
ఆయుధాన్ని వదిలి ,అక్షరాన్ని తాకు!
మాటల భ్రూణత్వాన్ని వదిలి, హత్తుకొనే భాష నేర్చుకో..!
కర్కశ మైన నీ గుండెకు, కరుణామృత ఫలం అందించు!అప్పుడే!
మీ దిక్కు మాలిన దేశం లో
దినభత్యం కరువైన నేలలో
దీప కాంతులు కురుస్తాయి.



**గాదంశెట్టి శ్రీనివాస్**
గిడుగు రామమూర్తి రాష్ట్ర,పురస్కార గ్రహీత, ఉప్పు గుండూరు. ప్రకాశం జిల్లా.

# ఎంపీ బాలశౌరి" ని కలిసిన బండి



మచిలీపట్నం,కలంకౌంటర్ : స్థానిక నాయర్ బడ్డి సెంటర్"( ఆర్కే ఫ్యామిలీ రెస్టారెంట్) ఎదురు సందులో నూతనంగా నిర్మించిన వారి స్వగృహంలో కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన సందర్భాన్ని పురస్కరించుకొని బండిరామకృష్ణ సోమవారం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరికి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, గల్లా తిమోతి, బొమ్మసాని నరేష్,తోటరాజేష్,కొల్వేపల్లి గణేష్,సాయి, మంత్రి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ





మచిలీపట్నం,కలంకౌంటర్ : వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

# మజ్జిగ పంపిణీ



మచిలీపట్నం,కలంకౌంటర్ : మచిలీపట్నం ఉదయపు నడక మిత్రమండలి , మహిళా విభాగం ఆధ్వర్యంలో 12వ రోజు సోమవారం కారుమూరీ రాజేంద్ర ప్రసాద్ & విజయలక్ష్మి వివాహ దినోత్సవం సందర్భంగా జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమ%శీ% లో అధ్యక్షులు జల్దు మురళి నాథ్ ,కార్యదర్శి వేద లక్ష్మీనరసింహం ,జోన్ చైర్మన్ కారుమూరి రాజేంద్ర ప్రసాద్ ,ఎండూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు,కలంకౌంటర్ : కందుకూరు పట్టణం 3వ వార్డు, ఉప్పుచెరువు లో నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సోమవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి మాల్యాద్రి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు... ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య గోచిపాతల మోషే, యర్రా ముసలయ్య స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు

**● ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000లో జీ.వో నెంబర్ 3 తెచ్చాం ● న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరణకు చర్యలు ● సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూ గిరిజనులకు న్యాయం చేస్తాం ● 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 స్థానంలో గిరిజనులకు లబ్దిచేసే నిర్ణయాలపై అధ్యయనం ● గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి**



అమరావతి, కలంకౌంటర్ : ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజను లకు ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్దరణకు తీసుకావల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్దరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ రివ్యూలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య సంక్లిష్టం :** ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా... వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయారు" అని సిఎం అన్నారు.

**చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం :** జీవో నెంబర్ 3 పునరుద్దణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్దిని పునరుద్దరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్దరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి సిఎం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్దిని గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని... ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

**ముఖ్యమంత్రి ముందు మూడు ఆప్షన్లు :** జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడవ ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్టు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకే రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవకాశాలను అధికారులు సిఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ "గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని...ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీ.వో నెంబర్ 3 పునరుద్దరించడం లేదా...అదే స్థాయిలో గిరిజనులకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదింపులు జరపాలి" అని సిఎం అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు...విద్య- వైద్య సదు-పాయాలు కల్పిస్తూ, ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# కాపునాడు లీగల్ సెల్ మచిలీపట్నం పార్లమెంటరీ అధ్యక్షునిగా చింతా రత్నశేఖర రావు



మచిలీపట్నం,కలంకౌంటర్ : ఆంధ్రప్రదేశ్ కాపునాడు మచిలీపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా గుడివాడకు చెందిన ప్రముఖ న్యాయవాది చింత రత్నశేఖర రావు ను నియమిస్తూ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మల్లెమూడి సతీష్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. యువ న్యాయవాదిగా, వివిధ కాపు సంఘాలలో చురుగ్గా పనిచేసిన అనుభవం కలిగిన చింతా రత్నశేఖరరావును లీగల్ సెల్ అధ్యక్షునిగా కాపునాడు ఆర్గనైజేషన్లో నియమించడం పట్ల పలువురు కాపు ప్రముఖులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చింత రత్నశేఖర రావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మల్లెమూడి సతీష్ బాబులు తనను మచిలీపట్నం పార్లమెంటరీ కాపునాడు లీగల్ సెల్ అధ్యక్షునిగా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సంఘానికి, సమాజానికి, కాపు జాతికి మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. చింత రత్న శేఖర్ నియామకం పట్ల గుడివాడ పట్టణ పరిసర ప్రాంత కాపు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# వేసవి వడగాలుల దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి

మచిలీపట్నం,కలంకౌంటర్ : వచ్చే మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వేసవి వడగాలుల దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే మూడవ శనివారం స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ ,వేసవి వడగాలుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రజలందరికీ వివరించాలన్నారు. వడగాలుల వలన ఏ ఒక్కరూ చనిపోరాదన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ రోజున గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామపంచాయతీల పారిశుధ్య కార్మికులు తదితరులతో సమావేశం నిర్వహించి వారికి వేసవి వడగాలుల దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వివరించాలన్నారు. వారు చేయవలసిన పనులు చేయకూడని పనులు ఏమిటో స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా సిద్ధం చేసి ఆ రోజున ప్రజలందరికీ పంపిణీ చేయాలన్నారు. పిల్లలు వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకలను ప్రత్యేకించి వడగాలుల బాధితుల కోసం కేటాయించాలన్నారు. . అన్ని గ్రామాలు, పట్టణాల్లోనూ ముఖ్యమైన ప్రదేశాలలో చలివేంద్రాలను నిరంతరం నడపాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా, డి ఆర్ డి ఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ఠ, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిపిఓ అరుణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వినతులు స్వీకరించిన ఎస్పీ గంగాధరరావు





మచిలీపట్నం,కలంకౌంటర్ : సామాన్య ప్రజలు వారి జీవితంలో ఎదుర్కొనే సమస్యలను పోలీసు అధికారులు దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు జిల్లా నలుమూల నుండి వివిధ రకాల సమస్యలతో జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి, మీ సమస్యపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# జాతీయ అవార్డు అందుకున్న డా. కొల్లూరి







పెడన ( కృష్ణా జిల్లా),కలంకౌంటర్ : ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ స్మారక జాతీయ అవార్డుల ప్రధానోత్సవం జరిగి0ది. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) గత నాలుగు దశాబ్దాలు పైగా పెడన పట్టణ , పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డా. కొల్లూరి అందించిన నిస్వార్ధ సేవలను గుర్తించిన ఏపీజేయు జ్ఞాని జైల్ సింగ్ అవార్డును ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ సలహాదారులు షరీఫ్ ఏపీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు తదితరులు డా. కొల్లూరిని శాలువాతో ఘనంగా సత్కరించి సర్టిఫికెట్ మెడల్ తో పాటు అవార్డును అందజేశారు.

# మాతృమూర్తిగా ఉన్నందుకు ఎంతో గర్విస్తున్నాను వాణి వెంకట్




గుంటూరు, కలంకౌంటర్ : తాను ఒక మాతృమూర్తిగా మాతృమూర్తిగా ఉన్నందుకు ఎంతో గర్విస్తున్నానని జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు త్రిపురమల్లు వాణివెంకట్ అన్నారు. ఆదివారం మాతృ దినోత్సవం సందర్భంగా గుంటూరు పీఎంజే జ్యువెలరీ బ్రాంచ్ మేనేజర్ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో త్రిపురమల్లు వాణి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృ దినోత్సవ సందర్భంగా మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మాతృమూర్తి తన పిల్లలపై నిష్కరణ మాసం లేని ప్రేమ చూపిస్తారని అన్నారు. తమ పిల్లల కోసం మాతృమూర్తులు చేసే త్యాగం వెలకట్టలేనిదని ఆమె అన్నారు. అనంతరం వాణి వెంకట్ ను ఘనంగా సన్మానించారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com